బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు మేలు



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకుడు నారాయణస్వామి

కేపీహెచ్‌బీ కాలనీలో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22 : బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని.. పార్టీ విధివిధానాలకు ఆకర్షితులై బీజేపీ నాయకుడు నారాయణస్వామి బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో మూసాపేట్ డివిజన్ చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు నారాయణస్వామి ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో నగరం ఆదర్శవంతంగా అభివృద్ధిని సాధించిందన్నారు. బీఆర్ఎస్ తోనే పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. పాలన చేతగాక.. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్ ను ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబాటి శ్రీనివాస్, తుకారాం, నరేశ్ పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయండి

హౌసింగ్ బోర్డ్ కాలనీలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు శనివారం ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు జలమండలి జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి ఇండస్ విల్లాస్ లో పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వానకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా పకడ్బంగా పనులు చేయాలని.. ఇండస్ విల్లాస్ వద్ద చేపట్టిన పనులను స్టామ్ వాటర్ పైపులైన్ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు అలసత్వం వహించడం తగదన్నారు. ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే నిధులు తీసుకొస్తారని, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ శంకర్, ఏఈ సాయి ప్రసాద్, జలమండలి మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి రాజేశ్ రాయ్, వెల్ఫేర్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లక్ష్మీబాయి దంపతులకు.. బీఆర్ఎస్ కార్పొరేటర్లు.. పార్టీ ముఖ్య నాయకులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ కో – ఆర్డినేటర్ సతీశ్ అరోరా తూముకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు , నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆకతాయిలపై చర్యలు తప్పవు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 22; రోడ్లు నిర్మానుష్య ప్రాంతాల్లో ఆకతాయి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఎల్లమ్మ బండ, గాజులరామారం, మహాదేవపురం హెచ్ ఎంటీ రోడ్డు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగుతూ, ఆకతాయి పనులకు పాల్పడుతున్న 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం వీరికి కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్లు బహిరంగ ప్రదేశాల్లో అల్లర్లకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సీఐ నరసింహ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు.

ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా

జాగ్రత్తలు తీసుకోవాలి

బాలానగర్ : ఫతేనగర్ ప్రధాన రహదారిలో వాహనదారులకు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ చౌహాన్ అన్నారు. శనివారం బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్ కుమార్‌తో కలిసి ఆయన ఫతేనగర్ టీ – జంక్షన్ నుంచి ఫతేనగర్ ఫ్లైఓవర్ వరకు రహదారిని పరిశీలించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలకు గురి కావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తరచుతున్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలానగర్ ఫతేనగర్ రహదారులలో ఆక్రమణలను పూర్తిగా తొలగించి వాహనదారులకు సౌకర్యం కల్పించాలని సూచించారు. ఫతేనగర్ రహదారి అసలే చిన్నదిగా అక్రమాలకు గురికావడంతో వాహనదారులు నిత్యం ట్రాఫిక్ అంతరాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానపత్రం అందజేస్తున్న ప్రజలు

దుండిగల్ : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు శనివారం శంభీపూర్ లోని ఆయన కార్యాలయంలో కలిశారు. తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ రాజు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నా మన్నారు. పలు ప్రాంతాల్లో జరిగే శుభకార్యాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రాలను అందజేశారు.

హరిహర క్షేత్రంలో పూజలు

దుండిగల్, ఫిబ్రవరి 22: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డి.పోచంపల్లి, గండి మైసమ్మలోని హరిహర క్షేత్రం వార్షిక వేడుకలు శనివారం జరిగాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వేడుకల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, దుండిగల్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్యం

కొండాపూర్, ఫిబ్రవరి 22 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాదాపూర్ లోని శిల్పారామం లో శనివారం పలువురు నృత్యకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో తిల్లాన ఆర్ట్స్ అకాడమీ నాట్య గురువులు మాధవి మారెళ్లపూడి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన అలరించింది. గణపతి కౌతం, జతిస్వరం, ఇందరికి భయము ఇచ్చు చేయి, మల్లారి, తిల్లాన అంశాలను కళాకారులు ఆరాధ్య, స్వర, వీరింద, దియా, శ్రీనిక,లోషిత, వేదశి, ఇషితా, సన్నిధి, సహస్ర ప్రదర్శించారు.

పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

మియాపూర్, ఫిబ్రవరి 22 : ఆస్తిపన్ను చెల్లించడానికి సమస్యలుంటే పన్ను పరిష్కార వేదిక చక్కని అవకాశమని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు శనివారం పరిష్కార వేదికను పన్ను విభాగం సిబ్బందితో కలిసి నిర్వహించారు. పన్నులో వ్యత్యాసాలు, సవరింపులు ,రివిజన్ ,కోర్టు సంబంధ సమస్యలు ,ఐ జీ ఆర్ ఎస్ కు సంబంధించి సమస్యనైనా వేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. మార్చి నెలాఖరు వరకు ప్రతి శనివారం ఈ ఆస్తి పన్ను పరిష్కార వేదికను కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామన్నారు.

వ్యాపారాలు నిర్వహించేవారు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని డీసీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. లైసెన్సులు ఉన్నవారు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని కొత్త వారు లైసెన్సులను పొందాలని లేని పక్షంలో తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్కిల్ పరిధిలో ఇంకా 6 వేలకు పైగా ట్రేడ్ లైసెన్సులు పునరుద్ధరించుకోవాల్సి ఉన్నందున సదరు ట్రేడ్ నిర్వహకులు ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేసుకోవాలన్నారు. కొత్త ట్రేడ్లు నిర్వహించే యజమానులు లైసెన్సులను పొంది అధికారికంగా తమ వాణిజ్యాలను కొనసాగించాలన్నారు. అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.హోటళ్లలో తినుబండారాలపై తనిఖీలు చేపట్టాలని, నాణ్యతాప్రమాణాలు పాటించని హోటళ్లపై చర్యలు తీసుకోవాలని డీసీ ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఎల్ఓ కృష్ణ ,విజయ్ కుమార్, ఇతర అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీధర్.. పతకాల జోరు

హైదరాబాద్, ఆట ప్రతినిధి : అనంతపూర్ వేదికగా జరిగిన 43వ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన రెడ్డిపల్లి శ్రీధర్ పతక జోరు కనబరిచాడు. టోర్నీలో రజతం సహా రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. పురుషుల 55 ఏండ్ల విభాగం 200మీటర్ల రేసులో కాంస్యం దక్కగా, 400మీటర్ల కేటగిరీలో రజతంతో మెరిశాడు. 50 ఏండ్ల కేటగిరీ 4X 100 మీటర్ల రిలేలో మరో కాంస్యం ఖాతాలో వేసుకున్నాడు. బెంగళూరు వేదికగా వచ్చే నెల 4నుంచి మొదలుకానున్న 45 మాస్టర్స్ అథ్లెటిక్స్ టోర్నీలో పోటీపడబోతున్నట్లు శ్రీధర్ పేర్కొన్నాడు.

అలరించిన అన్నమయ్య సంకీర్తనలు

శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వరస్వామి సంకీర్తనను ఆలపిస్తున్న కళాకారులు

మాదాపూర్ : శ్రీస్వరసిద్ధి వేంకటేశ్వరస్వామి కళాకారులు అన్నమాచార్య భావనవాహినిలో పద్మశ్రీ, డా. శోభ రాజు ఆధ్వర్యంలో అన్నమయ్యపురం విద్యార్థులచే స్వరార్చన శనివారం నిర్వహించారు. శ్రీ కళ్యాణి మ్యూజిక్ అకాడమీ శిష్య బృందం చే అన్నమయ్య సంకీర్తనలు ఆలాపించారు. సితార శిష్య బృందం బి. శారద, ఎస్. నిర్మల, కుమారి ఎస్. రిషిక, డి. రవితేజ, కుమారి వై. నందిత, జి. ఎన్. ఎ. కాత్యాయని, బి. శ్రీదేవి, కుమారి ఎ.సంవిధ, సితారతో కలిసి బి.వి.రమణమూర్తి, జగన్ దత్తు, శ్రీమతి డి.స్వాతి, మనోజ్‌మోహంటి తబలా సహకారం అందించారు.

కొనసాగుతున్న ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రాం

కొండాపూర్, ఫిబ్రవరి 22 : కొండాపూర్ లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో కొనసాగుతున్న రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం(ఆర్.బి.ఎస్.కె)నకు శనివారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జి.అజయ్‌కుమార్ పరిశీలించారు. ఆయన దవాఖానలో కొనసాగుతున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్క్రీనింగ్ కు హాజరైన చిన్నారులతో ముచ్చటించి, పరీక్ష సమయంలో సేవలపై వాకబు చేశారు. కార్యక్రమం మార్చి 15 వరకు కొనసాగుతుందని వైద్యులు తెలిపారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గానికి అభినందనలు

బాలానగర్ : బాలానగర్ ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గానికి పూర్తి సహకారం అందిస్తానని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఫాస్టెస్ట్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ రవీందర్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. బాలానగర్ ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ సభ్యులు పట్టుదలతో ఉండి సంఘ సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బాలానగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎన్వీ రత్నం క్రిస్టఫర్ స్టాండ్లీ , సంఘ సభ్యులు డానియల్, కే రాజు, జయప్రసాద్, కిశోర్, రామయ్య, సందీప్, ఇమ్మానుయేల్, రాజు, జయప్రసాద్ పాల్గొన్నారు.

పైపు లైన్ పగిలి వంటగ్యాస్ లీక్

లీక్ అవుతున్న వంటగ్యాస్

దుండిగల్, ఫిబ్రవరి 22 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం ప్రధాన రహదారిలో భాగ్యలక్ష్మి గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన పైపులైన్ పగలడంతో వంట గ్యాస్ లీక్ అయింది. సంస్థ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని లీకేజ్‌ని అరికట్టడంతో స్థానికులు ఊపిరి పిల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. బాలానగర్ న ర్సాపూర్ ప్రధాన రహదారి, సూరారం లోని మల్లారెడ్డి నారాయణ వైద్యశాల ఎదురుగా వైభవ్ రెస్టారెంట్ ఎదుట శనివారం ఉదయం ఓ చెట్టు మొదలును తొలగించేందుకు తవ్వకాలు చేపట్టగా, భాగ్య లక్ష్మిగ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన వంటగ్యాస్ పైపులైన్‌కు చిల్లుపడింది. పరిసర ప్రాంతాల్లో వాసనతో పాటు పెద్దగా శబ్దం చేస్తూ లీకౌట్ ఉండడంతో స్థానికులు ఆందోళన గురయ్యారు. విషయం తెలుసుకున్న సంస్థ ప్రతినిధులు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేపట్టారు. పైపులైన్లు లీకేజీ అవడం పరిపాటిగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. పైపులైన్ ఏర్పాటు చేసిన సమయంలో గుర్తింపు చిహ్నాలు ఏర్పాటు చేసి ఉంటే ఇపుడు ఇలా జరిగి ఉండేది కాదని, ప్రజలు పేర్కొన్నారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీల ఖారారు..

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు బీపీఈడీ వన్ టైం చాన్స్ పరీక్షలను వచ్చే నెల 6 నుంచి నిర్వహించనున్న ట్లు చెప్పారు. వివరాలను ఓయూ వెబ్ సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

సరఫరా అరకొర.. నీరందక విలవిల

జీడిమెట్లలోని జలమండలి నీటి ఫిల్లింగ్ సెంటర్

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 22; జలమండలి ప్రణాళిక లోపం, సరఫరా లో షట్‌డౌన్ కారణంగా నీటి డిమాండ్ పెరిగింది. తగినన్ని నీటి ట్యాంకర్లు లేకపోవడంతో బుక్ చేసుకున్న వారికి సకాలంలో అందడం లేదు. రోజు విడిచి రోజు నుంచి వారానికి ఒక్కసారి సైతం నీరందరని పరిస్థితి నెలకొన్నది. ఈనెల17న కొండాపాక పంపింగ్ స్టేషన్ వద్ద గోదావరి పైపులైన్ మరమ్మతులతో సరఫరా ఆపేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డిమాండ్ సప్లయ్ మధ్య భారీ తేడా కొనసాగుతోంది. 2019 అంచనాల ప్రకారం 40 వేల కనెక్షన్లు వుండగా 23 మిలియన్ లీటర్ల కేటాయించారు. ప్రస్తుతం 85 వేల కనెక్షన్లకు గాను 17 మిలియన్లే అందుతోంది. రోజు 50 లోపు ట్యాంకర్లు బుక్ అవుతుండగా ఇప్పుడు 250కి పైగా అవడంతో ఏరోజుకారోజు ట్యాంకర్లు పంపడం లేదు. జీడిమెట్లలోని రెండు ఫిల్లింగ్ కేంద్రాలు 30 ట్యాంకర్లు వినియోగిస్తున్నారు. ప్రైవేటు ట్యాంకర్లు కొనాల్సి వస్తోందని పలువురు గేటెడ్, అపార్ట్‌మెంట్ వాసులు వాపోతున్నారు. రింగురోడ్డు లోపలి భాగంలో నీరందుతున్నా బయట జలమండలి సరఫరా చేయకపోవడంతో ప్రాంతవాసులు వేసవిలో నీరు కొనడం తప్పనిసరి అవుతోంది.

పదిరోజుల్లో మెరుగుపడేలా..

సమస్యపై జలమండలి జీఎం అశోక్‌ను సంప్రదించగా ఈనెల 17న అంతరాయంతో సరఫరా ఆలస్యం అయినా మరో 10 రోజుల్లో సరఫరా మెరుగుపడుతుందన్నారు. ట్యాంకర్లతో బుక్ చేసుకున్న వారికి అందిస్తున్నట్లు చెప్పారు. నగరానికి గోదావరి జలాల రెండో విడత పైపులైన్ ఏర్పాటైతేనే శాశ్వత పరిష్కారం దొరుకుతున్నారు.

బీవైడీ సీలయన్ 7 భారత మార్కెట్లోకి విడుదల

సిటీబ్యూరో, ఫిబ్రవరి22, (నమస్తే తెలంగాణ): ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ తన నూతన ఎలక్ట్రిక్ వాహనం సీలయన్ 7ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. దీన్ని సేల్స్ హెడ్ రాజశేఖర్, యాక్సెసరీస్ జీఎం సందీప్ కలిసి విడుదల చేశారు. ఈ వాహనం అధునాతన సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలతో వినియోగదారులకు ఆకరణీయంగా నిలువడం విశేషం.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్ లో శనివారం కూరగాయల ధరలు (కేజీ –రూపాయలు) కింది విధంగా ఉ న్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ 45, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 18, కాకర 35, బీర 40, క్యాబేజీ 9, ఫ్రెంచ్ బీన్స్ 35, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 40, చిక్కుడు 40, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 35, ఆలుగడ్డ 20, కీరా 18, దోసకాయ 25, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 60, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 35, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొ రంగడ్డ 35, గుమ్మడికాయ 20, నిమ్మకాయలు(12) 40 నుంచి 50, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చి బఠాని 33, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 180, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నా యి. ఈ ధరలు నేటి ఉదయం 9 : 30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

మోతీ నగర్ పరిధిలోని బబ్బుగూడ అవంతి నగర్ కు వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డుపై కుప్పలు తిప్పలుగా చెత్త పేరుకుపోయాయి. స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు.

- అల్లాపూర్

యువకుడు ఆత్మహత్య

కేపీహెచ్‌బీ కాలనీ : ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన కురువ మల్లికార్జున్ (26) కర్నూలులోని ఓ ప్రైవేట్ దవాఖానలో పనిచేస్తున్నాడు. అక్కడ పరిచయమైన అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. అమ్మాయికి పెళ్లిచూపులు చూస్తుండడంతో.. అమ్మాయి తనకు దక్కదని మనస్థాపం చెందాడు. 6 నెలల కాలంగా కుటుంబానికి దూరంగా ఉంటూ హైదరాబాద్ నగరానికి చేరుకున్నాడు. ఇంట్లో కుటుంబ సభ్యులు మల్లికార్జున్‌కు ఫోన్ చేస్తే తాను త్వరలోనే వస్తానని కాలం గడుపుతున్నాడు. కాగా.. శనివారం ఉదయం ప్రగతి నగర్ చెరువు గట్టుపై చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి బీరప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 22 : ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిన వ్యక్తి అదృష్టమైన సంఘటన కే పీ హెచ్ బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా మానూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బోయారం శంకర్ (57) నగరంలోని హైదర్ నగర్... రామ్ నరేష్ నగర్ లో భార్యతో కలిసి నివాస ఉంటూ కూలి పని చేసుకుంటున్నాడు. కాగా ఈనెల 21న ఇంట్లో నుండి బయటకు వెళ్లిన శంకర్ తిరిగి ఇంటికి రాలేదు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT & SESSIONS JUDGE-CUM-PRINCIPAL FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUKATPALLY
O.S.No. 290 of 2019
Between:
Anekalla Arun Kumar Reddy ...Plaintiff
AND
Vadla Ramakrishna Chary and others ...Defendants
To
1. G. Jeethaiah, S/o. Late G. Narasimha, Aged about 78 years, Occ: Business, R/o. H.No.4-54, Sumitra Nagar, Kukatpally Village and Mandal, Medchal- Malkajgiri District, within the limits of GHMC, Kukatpally Circle, Hyderabad - 500 072
2. D. Sateesh Reddy, S/o. D. Chenna Reddy, aged about 48 years, Occ: Business, R/o. Plot No. 232, Dharaninagar, Allwyn Colony, Kukatpally Village and Mandal, Medchal- Malkajgiri District, within the limits of GHMC Kukatpally Circle, Hyderabad-72. **...Defendants Nos.2 & 3**
Please take notice that the plaintiff has filed above suit for Cancellation of Regd. Sale Deed bearing document No. 8223 of 2018, dt.22-09-2018 against both of you & another and the said case is posted on **07-03-2025** for your appearance. Therefore, you are hereby called upon to appear either in person or through an Advocate in the above said suit before the III Addl. District & Sessions Judge-Cum-Principal Family Court, Medchal-Malkajgiri District at Kukatpally on **07-03-2025 at 10.30 a.m.,** failing which the case will be decided on merits in your absence.
//BY ORDER OF THE COURT//
M/s. M. NAVANEETHA RAO
B. KOTILINGAM Advocates,
F.No. 202, Gokul Enclave, Opp. Gov.t Jr. College, Kukatpally, Hyd-72.**Ph: 9848923135**